ఆపస్యము విని సరస్వతి క్రిమ్మర నిట్లు విచారించెను. నేనే యూహించునట్లే నా లోచింపఁబడుచుంటి నని తోఁచుచున్నది కానిమ్ము, మునివచనము నున్నించెద నని తలఁచి లేచి ప్రపమిమీఁది కోరుటఁ సంకల్పించి యావియోగముచే సంతాపముఁ జెందు పరిజనముం బరిత్యజించి బంధువుల బాంధవ్యంబు లెక్కింపక జేజేలపెద్దను ముమ్మాఱు వలఁగొని బతిమాలి యొప్పించి వెంట వచ్చెదమను జడదారి గుంపులను మరలించి సావిత్రిద్వితీయయై విరించిద్వితీయ బ్రహ్మలోకమునుండి బయలు వెడలెను.

తరువాతఁ గ్రమముగా ధ్రువపదమతిక్రమించి యధోధావమానపయోధర నగటం జేసి కామధేనువు ననుకరించుచు, మొఱయుచు, మక్కుటికి యూపలఁ దాల్చుమాలతీమాలికయయి తనరారు మందాకినీనదిం దరిసి యరుంధతీదేవి నారచీరలు దుకులేవులు చూచి, యల్లల్లాను కల్లోలములయందుఁ బ్రతిఫలించిన చుక్కల సొగ నిరీక్షించి, పితృతర్పణములు సేయుతటిఁ దాపసులు వదలిన నువ్వుగింజలు గల యిసుకతిన్నెల యందమును స్నానముగావించి శుచియై విరించి తీరంబునందు పితృదేవతలకై యిడిన పిండంబులను సూర్యగ్రహణకాలంబున సూతకోపవాసము గావించుటకయి యేతెంచు జడదారులచే ర్పఱచుకొనిన దర్భపాన్పులను, వార్ధిమధ్యమున దేవేంద్రుఁడు శివార్చనకొఱకయి సంపాదించిన పలురంగులుగల పూవులను, సాయనిశరీరమునుండి జాఱిన నిర్మాల్యముకరంపమాలికలను, ప్రవాహవేగంబుచే దరి గోయఁబడిన మంచగ పర్వత శిలాకందరంబులును, వేలుపుపగలాములు కులుకు గబ్బిగుబ్బల తాఁకున కలఁగి పోయినజలంబులును, గండశిలాఘట్టనంబులచే పలు మొగంబుల మొఱయుచుఁ బ్రవహించు ప్రవాహంబులను, వేల్పుగోజ్జ్వల వేల్పునిత్యోపాసనాగ్నివలనఁ బొడము ధూమంబుచే ధూసరితంబులగు సైకతంబులును, సిద్ధులర్చించు వాలుకాశివలింగములు దాఁటిపోవుటకు జడియు విద్యాధరుల వీక్షించుచు గగనోదరముగ విడిచిన కుబుసమువలె, స్వర్గలోకము ధరించిన లలాటపట్టిక భాతి, పుణ్యపణ్యంబు లమ్ము నంగడిరీతి, నరకద్వారకవాటము తెఱవకుండ నమర్చిన గడియపగిది, మేరుపర్వతము దాల్చిన తెలపాగచూరు వహువున, వెండికొండచొక్కా కంటఁ గుట్టిన పటకాలిల, మోక్షంబున కేగు ఘంటాపథము చొప్పునఁ, గృతయుగము చిట్టచివరి యంచువితంబున, దనరారుచున్న యాసాగర మహిషిం దాఁటి, భూలోకంబునకుదిగి, యంబరతలంబు నందుండియే వరుణుని మెడలోని హారమో చంద్రాద్రి తలమీఁది గొడుగో వింధ్యాద్రినుండి జాలువాఱు చంద్రకాంతద్రవమో దండకారణ్యమునుండి ప్రవహించు కర్పూరపుటేరులనిష్యందమో దిక్కులనుండి వెడలు లావణ్యరసమో యంబరలక్ష్మి సన్నంటకై యేర్పఱచుకొనిన స్ఫటికంపుశాలికవికయో యనఁ జెలువొందుచుఁ

చల్లని రుచిగల తెల్లని నీరును హిరణ్యబాహు వను మారుపేరును గల పెను మహానద్యం బగు శోణనదముం గాంచి దానియొడ్డున నున్న మానమానందింపఁ దత్తీరంబుననే నివసింపఁ దలఁచి సావిత్రితో “ సఖీ! వినఁదగిన సెలయేటికూతలును బుప్పొడి తిప్పలుగాఁ గ్రింద రాలి యున్నతిరశ్చాయలును బుష్పఁజేసినయలగోళ్లి వత్తిల్లిన తమ్మెగానలు చాలు పెనుపాటలును గలిగి మందాకినీతీరభూముల బ్రమదోపకంఠప్రదేశంబులును నన్నానందప్రదము లున్నవి. సావిత్రి మిందుండుటకుఁ బ్రీతిఁ జెందుచున్న దని నిజాశయం బెఱింగింప సావిత్రి యట్లే యనియె. పిదప దానిపశ్చిమతీరంబునఁ జక్కని శాఖాపంక్తులు గల యొకానొక లతామంటపంబు గృహంబుగా నేర్పఱచుకొని యందుఁ గొంతతడవు విశ్రమించి సావిత్రితోఁ గలసి దేవార్చనాకుసుమంబులు కోసికొని జలకమాడి శుచి యగునొక్క యెనుమలిప్పపై వాల్మీకపరీక్షింగముం బ్రతిష్ఠించి పరమభక్తియుత ప్రేమం బుబ్రహ్మపురస్సరంబుగ నుదాత్తబంధముఁ గావించి భూమి యాకాశము నీరు నిప్పు గాలి సూర్యుఁడు చంద్రుఁడు సోమయాజియు నను నెనిమిదిమూర్తులు గల పరమేశ్వరుని ధ్యానించుచుఁ బుష్పాంజలియిడి యపరిమితస్తోత్రంబు లగ గలవాలాదుల చేతను సుధకన్న నెక్కుడు రుచిగల చల్లని శోణనదోదకము చేతను తృప్తిఁ దీర్చుకొని యప్పగలు గడపి గుహాపరంపరలోని శిలాఫలకము మీఁద నే మెత్తని యిగుళ్ళు పఱచుకొని పవ్వళించెను మఱు నాఁడు నైత మారీతినే రాత్రిందివములు గడపెను. ఇట్లు కొన్ని దినంబులు గడచిన కొంతకాల మయినపిదప నొకానొక నాఁడు జాము ప్రొద్దెక్కినతఱి పశ్చిమదిక్కునందు గంభీరమై ప్రతిశబ్దముచే గిరిగహ్వరంబులఁ బూరించు నశ్వహేషితనినాదము వినఁబడియె. అధ్వనికిఁ గడు సంతసిల్లి లతామంటపమునుండి బయటకు వచ్చి విలోకించుచు నాకాశంబున మొగలిపూవువంటి తెల్లనిరంగుగల పరాగంబును మిక్కిలి దూరముగాని ప్రదేశంబునం బొడఁగాంచెను. క్రమక్రమముగా దగ్గఱకు వచ్చినకొలఁది విస్పష్టమై చేపకడుపువంటి రంగుగలిగిన యాధూళిచక్రంబునందు నీళ్లలో నడచు మొసళులవలెఁ బర్వెత్తుచున్న యశ్వబృందముం గనియె. లలాటతటంబున వ్రేలాడుతెలవెండ్రుకల గ్రాల్లచేఁ గూర్పఁబడిన కుచ్చులును, తెల్లని దంతపు చిక్కనలఁబోలు గండంబులును, గ్రైష్మానుసంక్రమముఁ బూసికొనుటచేఁ గషాయవర్ణంబు లైన కంచుకంబులును, నుత్తరీయములచేఁ జుట్టుకొనిన కుచ్చుపాగలును, నెడమముంజేత వ్రేలాడు బంగారుకడియంబులును, రెండుమాఱులు చుట్టిన పట్టుపీలికలచే గట్టిగా ముడి వేయఁబడిన పిడులుగల ఛురకత్తులును, సార్వకాలిక వ్యాయామంబునం జేసి చిక్కిన శరీరంబులును గలిగి హరిణయూథంబుంబోలె గుంపులుగను దుముకుచుఁ జెట్లకుఁ జెట్లను బుట్టలకుఁ బుట్టలను గూడ

లావణ్యంబునకుం గులకోశమై సంసారమునకుం బుణ్యకర్మపరిపాకమై కాంతికిఁ బ్రథమాంకురమై ప్రజాపతిసృష్టికి ఫలంబై పితృమంబునకుం బ్రతాపమై వైభవంబునకు యశఃప్రవాహమై తోఁచుచుండు పదునెన్మిదిసంవత్సరముల ప్రాయముగల సర్వాంగసుందరాకారుం డగు నొకకుమారునిం గనుంగొనియెను.

పుటము పెట్టిన బంగరుకడ్డీకవంటి రంగుగలిగి పొడుగై కొంచెము లావై జరాక్రాంతిముయ్యని వ్యాయామపుష్టియగు నైన యొడలును బొడుగైనగడ్డంబును నిడుపైన మీసంబులును ముత్తెపుచిప్పవంటి తెల్లని తలయుఁ గలిగి గట్టివెక్కి యా కుమారుని వెనువెంటఁ బ్రతిక్షణమందు నుదారమగు వేషముగలవాఁడు డగ్గఱియుండెనని ముసలితనముం గూడఁ గైవసముఁజేసికొనుచున్నట్లు గుణములకుఁ గూడ గౌరవముఁ దెచ్చుచున్నట్లును మానుభావత్వమునకుఁ గూడఁ జవువుదెచ్చుచున్నట్లు నాచార్యునకు నాచార్యకంబు సేయుచున్నట్లు నున్నెంచుచున్న యింకొకవృద్ధపురుషునిం గూడఁ జూచెను.

పిదప నా రాజకుమారుండును నందుఁ జనుచున్న పదాతివర్గము దివ్యాకృతిగల సరస్వతీసావిత్రులం జూచి విస్మయమానమానసులై వెనుకకు మరలివచ్చి తనలోఁ బదీయసౌందర్యంబు విన్నవింపఁ జూడ నిచ్చగలిగి సంభ్రాంతస్వాంతులుండై వారున్న ప్రదేశంబునకుఁ బోయి దూరంబునందగుట్టను దిగి పరిజనమును పలుమని మాగుడించి సజ్జనుండైన యా వృద్ధుండు మాత్రము వెంటరాఁ గాలినడతోన సరస్వతీసావిత్రులు నివసించు లతామంటపము లోనికిం జనిరి. సమీపించిన వారిరువురిం జూచి సరస్వతితో సావిత్రియుఁ గినలయాసనము లిడి ఫలకుసుమాదికం బగునర్ఘ్యంబున వనవాసోచితం బగు నాతిథ్యం బొసంగి గౌరవించెను. వారిరువురు పరిశ్రమయుఁ దీర్చికొన్న పిదప సావిత్రియుఁ గూర్చుండి రవంత సేపూరకుండి యామె దునలివాని నుద్దేశించి యిట్లనియె. అయ్యా! సహజలజ్జాలంకారము గల ప్రమదాజనము మగవారితో సంగముగ మాటలాడుట ధార్ష్ట్యమనిపించకపోదు అందును నడవిలో మృగాంగనలవలెఁ బెరిఁగినకుమారీజనంబున కిది మంతయుఁ బ్రాగల్భ్యమే యుండదు. మీ దివ్యసుందరవిగ్రహముఁ జూచి కృతార్థములైన నేత్రములు మీ యుదంతముఁ గూడ వినుమని శ్రోత్రేంద్రియమును బ్రేరేపించుచున్నవి. సజ్జనులు ప్రథమదర్శనమందే స్నేహమును గానుకగా నొసఁగుచున్నారు. సజ్జనులొసంగిన చనువు ప్రగల్భలను గూడ మన్యము వలె వాచాలురం జేయును. అప్రయత్నపూర్వకముగనే వినయము గనిపించు సజ్జనుల యెడ విశ్వాసము ధనుస్సరంపు నారివలె బిట్టు దివకరవటము వ్యాపించును. జగంబున భగవంతుని మంచిసృష్టి నృష్టపూర్వముగా కపోయినను మాదిన వెంటనే నతిథిరమనస్సు గలవారికి నయితే

యౌవనం దంకురింపఁ గొంచె మంతరముఁ గడచి యెడమవైపున నత్యున్నతం బగు ప్ర చే ప్రాకారమెల్ల నిరవకాశముఁ జేయుచున్న యరఁటితోఁట చుట్టుపరిహారియై రహింపఁ దుమ్మెదలచే నిండిన కరిమదంబు నదులవలెఁ బ్రవహింప సుందరంబగు క్రీడాస్త్రీనివాసంబగుమందిరంబు వికసించినపొగడపూవుందావివంటి తావి ఘ్రాణేంద్రియమా ఘ్రాణింపఁ గనుంగొని మహారాజెందు వాఁడేమి యని యాదౌవారికు నడిగిన నతండును, మహాత్మా! యందుమహారాజునకు బహిఃప్రాణంబును శాహ్యం బగు హృదయంబును జాత్యంతరంబగు నాత్మయు విక్రమంబునకు మిత్రంబును దర్పశాతనామంబు నగుక్రీడాగజంబు వసించియుండునని చెప్పినబాణుండును, భద్రా! దర్పశాతనుఁడు నేను వినియున్నాను తప్పు గాదేని జూడవలయు నని యున్నది. కావున నన్నచటికిం గొంపొమ్మన్న గొంపోయి నాకాకుతూహలముం దీర్పు మనవుడు దౌవారికుండును గానింపు తప్పేమి దయచేయుఁ డావారణేంద్రముం గనుఁడు మీకుతూహలముం దీర్చుకొనుఁ డని బదులు చెప్పెను.

పదంపడి బాణుండును దత్ప్రదేశంబునకుం బోయి యాకసంబునఁ జాతకపక్షులకును భూమియందు నీలకంఠంబులకును గ్రీంకారకేకారవంబులకలకలంబు కలిగింపం జాలు గంభీరబృంహితారావంబు దెసలు ప్రక్కలుసేయ విచ్చిన కడిమిపూవులతావిలోఁ బోరాడుటకును సుధాసౌరభంబుతోఁ డీకొనుటకును జాలిన మదపరిమళంబు భువనంబు లాక్రమింప మధుబిందుపింగళంబులై పద్మాకరంబు లగుమదజలబిందువులచే సరస్సుం బోలు శరీరంబు చతుర్థకుదావస్థం దెలుపఁ గర్ణతాళతాడితంబు లగునవతంసశంఖంబులవలనఁ బొడము చప్పుడుం పంచమమదావస్థాప్రవేశోత్సవంబునాఁటి మంగళగానంబుగాఁ గ నెల్లప్పుడుఁ గదలుటంజేసి మ్రోగు కాలిగొలుసులఘళఘళారావంబు లయుగా నుయ్యాలయూఁగుచున్న ట్లున్న దీర్ఘకాయంబు భారమంతయు మోపిన నేలక్రుంగుననినభయంబునంబోలెఁ దేలికపడున ట్లగుపింప దిగ్గజంబుల యుద్ధంబునకుం బిలుచుచున్నదో యనఁ గొండ మెత్తుచు దిశాభిత్తికలం దేహాకండూతి తీర్చుకొనుటకుం బోలె నట్టిట్టుఁ గదలుచు బ్రహ్మస్తంభంబు చీరుటకుంబోలె ఱంపములవంటి దంతము లాడించుచు నిమిషియుండుట కీలోకము చాలక వెలుపలికిం బోవుతలంపునం బోలెఁ జలించుచు మావటీండ్రు గ్రీష్మకాలోచితంబు లగునుపచారంబులు సేయఁ దదానంద మనుభవించుచు సమరవిజయంబుల లెక్కకై గీసినగీఁతలో యశం బ్రకాశించు సన్నసన్నని ముడుతలుకలిగి కులశైలసముద్రద్వీపకాననసమేతం బగుబ్రహ్మాండభవనంబు కవాటంబునకుం దగుప్రాగడియయనం దగుశుండాదండముం బ్రతిగజంబుల మదసౌరభంబు విసరిన

ఫుల్లంబై కౌస్తుభమణి హారములు చేతికందిచ్చిన యట్టి కొండ పరంబున నొక్క ట్టుటం జేసి జలజలంబ్రవహించు తదంగసక్తజలంబున మూలంబులు తడిసి యగ్రకీలాగృహీతం బు లగు తామరతూండ్ల నెయ్యంబున సమరోత్సాహజనితంబు లగు పులకాంకురంబులు వహిం చు దంతకాండంబులనుండి ప్రసరించు కాంతి సరోవరక్రీడాకాలంబునం దివి యొక్క టై మరలఁ గ్రక్కఁబడుచున్న కుముదంబు లన నొప్పొసలఁ వ్యాపింపఁ జేయు నిజయశో రాశి యనఁ గుంభకోటం జంప్రసంగంబుల నవహాసించు నవ్వన ముఖావకుంఠనంబు గాఁ గైకొన్న వేలుపుటేట్టి వాలిఁకిగ యున వ్యాపింపఁ గొండ మెత్తుగప్పుడు కప్పించు ర క్తాంశుకంబు వంటి పవడ తొఱ్ఱ తామరపుప్పులనో లేక లేఁత యెండుగులుగుల్లనో గ్రక్క చున్నట్లగపడు సహాసంగితంబు లగు... కబళితకమలపీఠం బగు మకరందము తో లెఁ బచ్చనిమిసిమిం గ్రిమ్మ్రింపఁ జాతింపకిలవలీలతాంగతటంబునకై లాంకురచ్ఛాయకపటీ సహకారపల్లవాంబు లగు... భక్షించుటం జేసి తద్గతామోదము వెలికిం గ్రమ్ముచున్నదో యన్నట్లు గండంబులవెంబడి వెడలు దానామోదము దెసలు నుంప లీలకై టెంకఁవాల్చిన నెఱయమక్కలచే సరసపత్ర గోకంబుడు దానపట్టంబులపై జుమ్మని మ్రోగు బు మ్మెరవలగొను సర్వాశాసాద్భుతముసుసిమిం జెలువు సర్వదా జలబిందువులు గ్రక్కుచున్నం చుం గొత్తయుక్కల నక్షత్రమాలికలఁ గదుపఁబడుచున్న తల నొసలగజరాజ్యపట్టాభిషేక ము సూచింప దిశాముఖంబుల క్షణము గొనుచు క్షణము విచ్చుచున్న చలకర్ణతాళవృంతం బులు దంతపర్యంకికపై బవళించియున్న రాజలక్ష్మికి వీచోపులిడుచున్నట్లుండ వంశ క్రమాగతంబై గజాధిపత్యచిహ్నంబైన చామరము చోలె వాలధి విరాజిల్ల దిగ్విజయసీ తంబు లగు నదులు కిరికంపిత... రాజితవ్యాజంబున మరల వెడలఁ దట్టిక ప్త తో నేయుమనుపయుం జూపకుండు పిని యన్యద్విరదడిండిమధ్వనిగా నిశ్చయించుటం జేసి ప్రతియమయుచు నతిమానోచ్చలనం బుగయించి చల్లాజినపిదపఁ బూత్కారం బులు పరాభవమొఖనివేదకంబులై యున పూత్కారంబులు విస్తరిల్ల నుత్సాహంబునకు దయభూమి యునఁ జేయంబన్న ...చి యున లావణ్యంబునకు మందిరం బన వినయంబున కు నివాసంబన స్నిగ్ధంబు లగు గోళ్లును గిరిసంబు లగు లోమంబులును పెద్ద మొగంబును మృదువైన తలయుఁ బొట్టిస్కంధంబును నూన్యోదరంబును బరిచయంబునం దార్ఢ్యంబు ను సతతప్రవృత్తదానధారయుఁ గలిగి మదశీలలందరు బలభద్రుం బూరించుచు పక్షక రణంబునందుం గులకళత్రింబై యుంతన్వభాసంబున జీనుం బోలుచుఁ గ్రోధకోధమో క్షుంబులందు పయోవ్యాధులవంటిదై గరుత్మంతునివలె నాగోద్ధృతి సేయుచు నారదునివ లెఁ గలహకుతూహలియై వాహినీసంరంభంబునందు మకరంబై దశనక్రీడలందాశీవిష

బహుళ్యములను నిశ్చలంబగు సంపదను గూడఁ దగినచోట్లఁ గనంబడఁపుచు వీరశ్రీప్రసంగంబులందు రణలక్ష్మి పంపిన యనురాగ సందేశము విన్నట్లు పులకితంబగు గండస్థలమునఁ బులకవ్యాప్తి ప్రకటించునట్లు మాటలాడుచు జరిగిన యుద్ధప్రసంగములు ముచ్చటించు కొనుచు నడుమనడుమఁ గలహించుచున్న భృత్యులయందును నిజకృపాణంబునందును స్నేహావృష్టింబోలె దృష్టిఁ బ్రసరింపఁజేయుచు పరిహాసనిర్గతంబులందు నస్వప్రతాపకేతు లగు రాజుల యాశయంబుంబోలె దంతకాంతులు వెదజల్లుచు సకలజనులహృదయముల యందుండినను నొక్క న్యాయాసనంబే నివాసము చేయుచు గుణముల కగోచరమై సౌభాగ్యంబున కేకభూమియై వరప్రసాదంబుల కవిషయంబై యాశీర్వాదంబుల కశక్యంబై మనోరథంబుల కమార్గంబై యుపమానంబులకు దూరంబై ధర్మంబున కసాధ్యంబై లక్షింకినదృష్టపూర్వంబై దైవమునకుఁగూడ దిక్కుకాని మహత్త్వముఁ బ్రకటించుచు నరకాకారము లగు పాపముల సుగతమంథరంబు లగు తొడలును వజ్రాయుధనిస్త్రింశంబగు ప్రకోష్ఠపృష్ఠంబును వృషస్కంధంబును భాస్వద్బింబాధరంబును బ్రసన్నావలోకంబును చంద్రాననంబును గృష్ణకేశంబగు శరీరంబును గలుగఁజేసి రాజు సర్వదేవతామయుండన్న మాటఁ జూపఁబూని ప్రకటించుచు మానసంబగు పదనఖచ్ఛటచే మహీతలమునంతయు మలినము చేయుచు మాణిక్యమాలికలు మేఖలలుగాఁగల మహనీయంబగు పాదపీఠంబున గిరిపురుషుల తలపైనుంచినట్లొక్క పాదమును విలాసముగా మోపుటవలన గాలియొత్తిగా మండలంబునఁ గాయమోపిన బాలకృష్ణుననుకరించుచుఁ గట్టిన తెల్లపట్టుబట్టవలెవ్వరింపుచు క్షీరాంబుజాలంబున శేషునికి మహాశేషాహిగట్టుబంధముఁ గావించినసాటి వెలయనముఁ బ్రకటించుచు నమస్కరింపవచ్చిన రాజుల పైఁగలకోపము బహుళ్యములు ప్రణతులగుచు హింపాలుర తలలనుండి సంగ్రహించిన ఫలములు పదలఁ బ్రక్కచున్నట్లు పేరడంచిన సర్వతేజోమండలంబుల యాస్పదము సామ్రాజ్యరాగము ధరించుచున్నట్లు సమస్త రాజలోకశిరోధృతపాలికా సహించుచు న్నట్లుచరణంబులై సామంతసీమంతంబులనుండి జారినలు పద్మపదంబుల వాసన కైనఁ గాను సంపదలు శత్రురాజుల తలలను బ్రాంతింబుట్టించు సంపాదనావత్సపరాలుబ్రక్క నివసించుటకోయనఁ బ్రక్కలన చేరిక పంకజవనంబులు వర్జించుచు ... రేఖాలంకృతంబులగుటం జేసి సముద్రముద్రిత ధరామండల సామ్రాజ్యము చెప్పుచున్న చరణంబులును దిగ్గజకుంతమునలంబులవలె వికటములగు ... బంధురంబులై లావణ్యప్రవాహంబుల పోలిక నాభిసోపానంబులై ... కీర్తి భోగమండలకరోరిత్న వయాంఘ్రి మాలికా

రంజితమూలంబులై హృదయనిహితం బగు భూభారము మోయుటకు మోపిన మాణిక్య స్తంభంబులో యనం దనరారు నూరుదండంబులును నవామృతకుంభములు వీఁదిన రుఁగువాఁడ్ద వంటు తెలుపును విమలోదకముసంటి జిట్టితనంబును కామకుముసముపంటి మార్దవంబును గలిగి న నేత్రమాత్రనిర్మితం బగు కట్టుపట్టంబునకు నిజమణిచ్ఛాటలచేఁ వెలుఁగిడు మొలనూ లును దానగణాలంకృతం బై యుపరిత్వతం బగు నాత్మీయాంబును దంతావళ దంతసముల్లేఖనకఠినం బై యుపర్యాప్తాంబరపరిధి వం బై కైలాసస్ఫాటికభూమిం బుర ణించు గొప్ప యుగళికవాటంబును ఉరోముఖంబులందు వసించియున్న లక్ష్మీసర స్వతుల నివాసప్రదేశంబుల విభాగరేఖ కట్టినసూత్రమో యన భూభార మంతయుఁ సద్భుజస్తంభములయం దుంచుటఁజేసి సుషుప్తిఁ జెందుచున్న శేషాహియో యనఁ రో మరాజంబున ప్రేలాడు పృష్ఠపాలంబును ప్రబలియున్నంతవాఁడు సర్వస్వమును దానము చేయు చుండు నని వక్షంబున ధరించిన దీక్షాసూత్రమో యనఁ దనరారు హారము క్రొంజాచ్ఛాయ యుఁ జతుర్భుజాం డగు శ్రీకృష్ణుం గెలువ దలఁపునం బోడము నతని వాస్తవ్యయాఁకో యన భుజంబులు తలాడలుగాఁబరున్న రాజ్యలక్ష్మీకర్ణోత్పలంబులనం డిజాలు వాకరంద ప్రవాహంబులో యన భుజజాతం బగు ప్రతాపంబున కేర్పాటు చేసి నిర్గమనద్వారంబులో యు న మాణిక్యమహాధరంబున శుభలక్షణంబులం గనుచు వక్షంబులో యనఁ దనరారు కే యూరరత్నకిరణదండంబులును ... గ్లబులుగాఁ గలుస్వర్గవియాన కోటకుం గా వైన శిలాపాలికారితావో యన సకలలోకాలోకమార్గద్వారకవాటంబునకు బిగించిన గడి యమోయాన సమస్తశత్రురాజాసంబులం బంధించు పంజరమో యన భువన సామ్రాజ్యలక్ష్మి ప్రవేశించు మంగళమహామణితోరణంబో యనఁ బ్రకాశించు దీర్ఘకరదోర్దండయుగళంబును వదనమునకు ... నదిమీఁది యానరంగం బున ... సకౌస్తుభమణి యనఁదగు నధరోష్ఠంబునుండి పారిజాత పల్లవరసంబుం బోలె నానాస్వరంబులకుం బ్రసరించు నధరరాగంబును మొగమందుంగలి గిన యిందుకాంతిచే నకునకంబులను మరలఁ జంపుచున్నట్లు గంతజిహ్వాయందుఁ గుముదవనభ్రాంతిచే వచ్చినశరచ్చంద్రికను వాగడ విసర్జించుచున్నట్లు ప్రకృతమాధ యగురాజ్యలక్ష్మికిఁ బ్రియలోకముం జూపించుచున్నట్లు సుహృద్భావగుణసమూహంబులం దుం గైకొని ప్రసరింపఁజేయుచుండు కాంతులను పారిజాతగంధము బోలు మదిరాసౌరభము తోడం గలసి జెలువుపూరించుచు రెండవ యమృతమథనదివసము సృజించు ముఖపరిమళం బును విశదం బగుముఖకమలంబులో వలి కర్ణికాకోశం బనఁ బసగు నధరోష్ఠం బగు వాసా వంశంబునందు నంతతముఁ బ్రవేశించుచు సంతృప్తి పడని నిశ్వాససౌరభంబును లేకా

యయ్యె. మాకిపలె నీభూమియందు బాల్యంబునందె వృషవిరోధకారుఁడు, పశుపతివలె దీక్షాభయంకరుండును గాఁడు, దేవేంద్రునికంబోలె నీచక్రవర్తికి నేత్రవినాశసూచకంబు లగుపరీవాదములేవు; యమునిరీతి దండగ్రాహియుఁ గాఁడు, వరుణునిరత్నాలయంబులవలె నీయనఘునిరత్నాలయంబులు నిస్త్రింశగ్రాహసనాథీకృతంబులు కావు, కుబేరునినిధులపోలిక నీతనినిధులు నిష్ఫలంబులు కావు, జినదర్శనముచేయు నితనిదర్శనము ర్థావశూన్యము కాదు, చంద్రమూర్తివలె నితనిసంపద దోషోపహతి కాదు; ఈరాజపుత్రుని రాజత్వ మత్యద్భుతంబగుటం బెస విచిత్రమైనది. ఈసార్వభౌముని దానంబునకు యాచకులును బ్రజ్ఞకుశాస్త్రంబులును గవిత్వంబునకు వాక్కులును సత్వంబునకు సాహసకృత్యంబులును నుత్సాహంబునకు వ్యాపారంబులును గీర్తికి దిగంతంబులును ననురాగంబునకుఁ బ్రజాహృదయంబులును గుణగణంబులకుఁ బరార్థసంఖ్యలును కౌశలంబునకుఁ జతుష్షష్టికళలును సాక్ష్యమీఁగలవు. ఈభూమియం దీప్రభువు పాలించుచుండ యతులయందె యోగపట్టకంబులును, జితకాములయందె దృఢవిగ్రహంబులును, షట్పదంబులందె దానగ్రహణకలహంబులును, వృత్తంబులందె పాదచ్ఛేదంబును, జవరంగఫలకలయందె చతురంగకల్పనంబును, పన్నగంబులందె ద్విజిహ్వత్వంబును, మీమాంసకులయందె యధికరణవిచారంబును గలవు కాని యొండెచోటం గానరావు. అని వర్ణించుచు నుపవీతమైన సమీపించి యాశీర్వదించెను.

ఆసమయంబున రాజగృహమునకు సమీపమందున్న గజపరిచారకుఁ డొకఁడు మధురముగా నీపద్యముఁ జదివెను.

క. కరికలభము వదలుము చా, పలము స్వేచ్ఛమునను శిరము వంచుము హరిగో
రులవంటి యంకుశము నీ, తలపైఁ గాచుకొనియుండె దండించుటకై.

చక్రవర్తియు నాపద్యము విని యెదుటనున్న బాణభట్టారకుం జూచి కొండగవినుండివచ్చిన కేసరిసింగముకంఠధ్వనివలె గంభీరంబగుకంఠధ్వనిలో నభోభాగము పూరించుచు "నితఁడా బాణకవి" యని యడిగెను. దౌవారికుండును జిత్తమని విన్నవించినపిదప ననుగ్రహము వచ్చువాఁక నితనిమొగముఁ జూడ నని పలుకుచుఁ నాసికంబులు నేత్రాంతంబులకుఁ జేరునటుల దీర్ఘంబగు నేత్రకాంతిని నలుపుం దెలుపుఁ గలిసినతెరవలెఁ ద్రిప్పి పృష్ఠభాగంబునం గూర్చుండిన మాళవరాజపుత్రునితో నితఁడు మహాభుజంగుఁడుసుమీ యని ప్రస్తావించెను. నరేంద్రునిమాటయందలి యర్థము తెలియక నతం డూరకుండెను. తక్కినరాజు లెవ్వరును బెదవి గదపరైరి. బాణుండును ముహూర్తమాత్ర మూరకుండి యిట్లు విన్నవించె. దేవా! యథార్థ మెఱుఁగనివానివలె విశ్వాసము లేనివానిపోలిక పరపశురీతిని లోకజ్ఞానము లేనివానివలె ని ట్లేల పలికె

